# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 29.6.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 04 ‖ వెల (Price) రూ.6.50 | అష్టమి

శనివారం, సూర్యోదయం: 5-45, సూర్యాస్తమయం: 6-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం
తిథి: అష్టమి పగలు 2-21 వరకు. నక్షత్రం: ఉత్తరాభాద్ర ఉదయం 8-49 వరకు, తదుపరి రేవతి. వర్జ్యం: రాత్రి 8-12 నుంచి రాత్రి 9-43 వరకు.
రాహుకాలం: ఉదయం 9-02 నుంచి ఉదయం 10-41 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-45 నుంచి ఉదయం 7-30 వరకు.
అమృతకాలం: తెల్లవారుజామున 5-17 నుంచి మర్నాడు ఉదయం 6-48 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



- జార్ఖండ్ మాజీ సీఎం సొరెన్‌కు హైకోర్టు బెయిల్
- నీట్ అక్రమాలపై అట్టుడికిన పార్లమెంట్
- నీట మునిగిన ఢిల్లీ.. రికార్డు స్థాయి వర్షం
- కేంద్ర ప్రభుత్వ అప్పులు రూ.172 లక్షల కోట్లు
- 80% మ్యాథ్స్ టీచర్లకు బేసిక్స్ తెలియవు!

..లోపలి పేజీల్లో




## షఫాలీ డబుల్ ధమాకా

- ద్విశతకంతో విజృంభణ
- భారత్ తొలి ఇన్నింగ్స్ 525/4
- మహిళల టెస్టు క్రికెట్‌లో సరికొత్త రికార్డు
- దక్షిణాఫ్రికాతో ఏకైక టెస్టు పోరు

› 13

# దొంగలల్ల కలిసేటోళ్ల గురించి బాధలేదు

- వాళ్లు పార్టీని ప్రభావితం చేయలేరు
- మెరికల్లాంటి నేతల్ని తయారుచేద్దాం
- తెలంగాణ కలలను నెరవేర్చేది మనమే
- రెట్టించిన ఉత్సాహంతో పనిచేద్దాం
- నాయకులకు కేసీఆర్ దిశా నిర్దేశం
- ఎర్రవల్లిలో నేతలతో సమావేశం

హైదరాబాద్, జూన్ 28 (నమస్తే తెలంగాణ): పార్టీ నుంచి పోయి దొంగలల్ల కలుస్తున్న నాయకుల గురించి ఏమాత్రం ఆలోచించాల్సిన అవసరం లేదని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. సమైక్యవాదులతో కలబడి నిలబడి అత్యంత కష్టతరమైన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులకు ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు లెక్కనే కాదని పేర్కొన్నారు. ఒక్కరుపోతే పదిమంది నాయకులను పార్టీ తీర్చిదిద్దుతుందని తేల్చిచెప్పారు. శుక్రవారం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కోరుట్ల, జగిత్యాల పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో కేసీఆర్ సమావేశమయ్యారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, డాక్టర్ సంజయ్, పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ › 2వ పేజీలో



కేసీఆర్ అభిమానులు ఎర్రవల్లికి పోటెత్తుతున్నారు. శుక్రవారం తనను కలిసేందుకు వచ్చినవారితో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అధినేత

## ఎంక్వైరీ కమిషన్ యాక్ట్ కింద జ్యుడీషియల్ కమిషనా?


- జస్టిస్ నర్సింహారెడ్డి పలుమార్లు తన పరిధిని అతిక్రమించారు
- తప్పు జరిగినట్టు విచారణకు ముందే మీడియాతో వ్యాఖ్యలు
- నిజనిర్ధారణకు ముందే నిర్ణయానికి వచ్చినట్టు కన్పిస్తున్నది
- హైకోర్టులో కేసీఆర్ తరఫు లాయర్ ఆదిత్య సోంధి వాదన

› 3

# అదానీకి మన పవర్?

## విద్యుత్తు ప్రైవేటీకరణ దిశగా రేవంత్ సర్కారు అడుగులు!

- విద్యుత్తు పంపిణీ వ్యవస్థ ఫ్రాంచైజీలుగా మారి ప్రైవేట్ చేతుల్లోకి వెళ్తుంది.
- వేలకోట్లతో ఏర్పాటైన విద్యుత్తు పంపిణీ వ్యవస్థలపై గుత్తాధిపత్యం అదానీదే అవుతుంది.
- లైన్లు, పంపిణీ వ్యవస్థ, ప్రైవేట్ చేతుల్లోకి వెళ్తాయి.
- ఉచిత విద్యుత్తు అందకుండా పోతుంది.
- ఇక ఎప్పుడు కావాలంటే అప్పుడు కనెక్షన్లు పొందే వీలుండదు.
- కృత్రిమ డిమాండ్ సృష్టించి సొమ్ము చేసుకునే ప్రమాదమూ లేకపోలేదు.
- ఏదైనా సమస్య తలెత్తితే సేవలపై సర్వీస్‌చార్జీల భారం పడొచ్చు.
- వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే రోజులు వచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు.
- పాతబస్తీలో మొదలై రాష్ట్రమంతా ఇవే పరిస్థితులు తలెత్తుతాయి.




- పైలట్ ప్రాజెక్టుగా హైదరాబాద్ పాతబస్తీ బిల్లింగ్
- దశలవారీగా సరఫరా వ్యవస్థ ప్రైవేటీకరణకు యోచన
- అదేజరిగితే రాష్ట్రంలోని ప్రభుత్వ డిస్కంలకు ఉరితాడే
- ఆందోళన వ్యక్తంచేస్తున్న విద్యుత్తురంగ నిపుణులు

హైదరాబాద్, జూన్ 28 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని విద్యుత్తు పంపిణీ వ్యవస్థలను క్రమంగా ప్రైవేట్‌కు ధారాదత్తం చేసేందుకు రేవంత్‌రెడ్డి సర్కారు సిద్ధపడుతున్నది. ఏకంగా ప్రైవేటీకరణకు గేట్లు తెరిచి అదానీ కంపెనీ చేతుల్లో 'తెలంగాణ పవర్'ను పెట్టబోతున్నట్టు తెలుస్తున్నది. ప్రజల పన్నులు, సొమ్ములతో ఏర్పాటైన కరెంటు సరఫరా వ్యవస్థలను బేరానికి పెట్టి, ప్రస్తుతానికి పైలట్ ప్రాజెక్టుగా హైదరాబాద్ పాతబస్తీలో విద్యుత్తు పంపిణీ బాధ్యతలను అదానీ గ్రూప్‌నకు అప్పగించబోతున్నది. సాక్షాత్తు ఇదే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి గురువారం ఢిల్లీలో జరిగిన మీడియా చిట్‌చాట్‌లో వెల్లడించారు. పాతబస్తీలో కరెంట్ బిల్లుల వసూలుపై అదానీ గ్రూప్‌తో చర్చించగా వారు సమ్మతించినట్టు తెలిపారు. సీఎం వ్యాఖ్యలపై రాజకీయ దుమారం రేగడం, విమర్శలు రావడంతో రేవంత్‌రెడ్డి శుక్రవారం మళ్లీ అదే విషయాన్ని చెప్పారు. పాతబస్తీలో › 8వ పేజీలో

# ఆయారాంలకు పదవుల్లేవ్



- కాంగ్రెస్ బీఫాంపై గెలిచినవారికే మంత్రివర్గంలో చోటు
- క్యాబినెట్ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడిపై ఒకేసారి నిర్ణయం
- ఎన్నికల్లో ఓడిన వారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వం
- ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 28 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీలోకి వలస వస్తున్న నేతలకు మంత్రి పదవులు ఇచ్చేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ బీ ఫాంపై గెలిచిన అభ్యర్థులకు మాత్రమే క్యాబినెట్ విస్తరణలో స్థానం లభిస్తుందని స్పష్టంచేశారు. సీఎం శుక్రవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఓడిన వా రికి నామినేటెడ్ పదవులు ఇవ్వబోమని స్పష్టంచేశారు. నామినేటెడ్ పదవుల్లో కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులకు ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్ష ఎంపికపై పార్టీ పెద్దలు చర్చలు జరుపుతున్నారని తెలిపారు. రెండింటిపై తుది నిర్ణయం ఒకేసారి తీసుకుంటారని చెప్పా రు. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలి? ఎవరికి పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలి? అనేది నిర్ణయిస్తారని వెల్లడించారు. సామాజిక కోణంలో పీసీసీ ఎంపిక ఉంటుందని, మహిళలకు ఇచ్చినా బాగానే ఉంటుందని అన్నారు. ఐఏఎస్, ఐపీఎస్‌ల పోస్టింగ్స్ నిబంధనల మేరకే జరుగుతాయని స్పష్టంచేశారు. రుణమాఫీపై నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేస్తామని సీఎం తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆర్టీసీకి › 7వ పేజీలో

## 4 రోజుల్లో రుణమాఫీ మార్గదర్శకాలు

- బంగారంపై తీసుకున్న రుణాలకు మాఫీ వర్తించదు
- రాష్ట్రంలో కరెంటు కోతల్లేవ్
- బడ్జెట్ తర్వాత మండలాలు, డివిజన్ల మార్పుపై కమిషన్
- సీఎం రేవంత్ వెల్లడి



## పాస్‌పోర్ట్ స్లాట్స్ మరింత స్పీడ్

- 25 నుంచి 18 రోజులకు తగ్గింపు
- ప్రతిరోజూ 4వేల స్లాట్ల బుకింగ్
- 6నెలల్లో 3.96 లక్షల పాస్‌పోర్ట్‌లు
- కొన్ని దేశాలకు 'పీసీసీ' తప్పనిసరి
- ప్రతి గురువారం గ్రీవెన్స్‌కు అవకాశం
- సందేహాలుంటే 8121401532 వాట్సాప్ నంబర్‌లో సంప్రదించండి
- రీజినల్ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజ

› 8

## చార్జీలు పెంచిన టెల్కోలు

21 శాతం వరకు సవరించిన ఎయిర్‌టెల్

వొడాఫోన్ ఐడియా 24 శాతం వరకు పెంపు › 14

## 5 నుంచి భారీ వర్షాలు


వాయవ్య, పశ్చిమ బంగాళాఖాతంలో అల్పపీడనం

ఆవర్తన ప్రభావంతో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వానలు

› 2

# రియల్.. ఢమాల్!

## మూడు నెలలుగా పడిపోయిన ఇండ్ల విక్రయాలు



- మొదటి త్రైమాసికంతో పోలిస్తే 23 శాతం తగ్గదల
- ఏకంగా 40 శాతం తగ్గిన కొత్త ప్రాజెక్టుల ప్రారంభం
- మరోవైపు ఢిల్లీ, ముంబైల్లో భారీగా అమ్మకాల వృద్ధి
- హైదరాబాద్ రియల్టీపై అన్‌రాక్ నివేదికలో వెల్లడి

హైదరాబాద్ రియల్ రంగం కళ తప్పిందా? బిల్డర్లు కొత్త ప్రాజెక్టులు చేపట్టాలంటేనే జంకుతున్నారా? అన్‌రాక్ సంస్థ తాజా సర్వే నిజమేనని స్పష్టంచేస్తున్నది. ఢిల్లీ, ముంబై వంటి నగరాల్లో కొత్త ప్రాజెక్టుల ప్రారంభమై ఇండ్ల అమ్మకాల్లో గణనీయమైన పెరుగుదల నమోదవుతుంటే.. నగరంలో ఇండ్లు అమ్ముడుపోక బిల్డర్లు, రియల్టర్లు తలపట్టుకుంటున్నట్టు వెల్లడైంది. ఈ ఏడాది జనవరి-మార్చి మధ్య జరిగిన అమ్మకాలతో పోల్చితే ఏప్రిల్-జూన్ మధ్య అమ్మకాలు ఏకంగా 23 శాతం తగ్గినట్టుగా అన్‌రాక్ నివేదిక బయటపెట్టింది. నగరంలో కొత్త ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల్లోనూ ఏకంగా 40 శాతం తగ్గుదల నమోదైనట్టు వెల్లడించింది. › 8



గ్లాస్ ఫ్యాక్టరీలో పేలుడుతో పడిపోయిన కంటైనర్ విడి భాగాలు

# వలస బతుకులు తునాతునకలు

## కంప్రెషర్ పేలి ఐదుగురు కూలీల దుర్మరణం

- షాద్‌నగర్ గ్లాస్ ఫ్యాక్టరీలో దుర్ఘటన..15మందికి గాయాలు
- బాధితులంతా ఒడిశా, బీహార్, యూపీకి చెందిన కూలీలు
- మెదక్‌లో లారీలు ఢీకొని ఐదుగురు ఎంపీ వాసులు మృతి › 8

## జూలై 18 నుంచి డీఎస్సీ

- ఆగస్టు 5 వరకు పరీక్షలు
- షెడ్యూల్ విడుదల చేసిన విద్యాశాఖ

హైదరాబాద్, జూన్28 (నమస్తే తెలంగాణ): డీఎస్సీ షెడ్యూల్‌ను మార్చుతూ పాఠశాల విద్యాశాఖ శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులను జారీ చేసింది. జూలై 18 నుంచి ఆగస్టు 5 వరకు సీబీటీ విధానంలో పరీక్షలను నిర్వహించనున్నట్టు పేర్కొన్నది. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టింది. గతంలో జూలై 17 నుంచి 31 వరకు పరీక్షలను నిర్వహిస్తామని ప్రకటించిన విద్యాశాఖ తాజాగా › 3వ పేజీలో

## ఎస్సెస్సీలో 8326 ఖాళీలు

- పదోతరగతితో కేంద్రం కొలువులు
- ఎంటీఎస్, హవల్దార్ పోస్టులు
- తెలుగు, ఉర్దూలోనూ రాయొచ్చు

› 11

# ఢిల్లీ ఎయిర్‌పోర్టులో కుప్పకూలిన పైకప్పు



- క్యాబ్ డ్రైవర్ మృతి.. ఆరుగురికి గాయాలు
- టెర్మినల్-1 వద్ద ఘటన.. విమానాలు రద్దు
- మోదీ ప్రభుత్వ అవినీతే కారణమన్న విపక్షాలు
- పూర్తి కాకముందే ప్రారంభించారని ఆరోపణ
- ప్రధాని ప్రారంభించింది ఇది కాదంటూ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వివరణ

› 10